www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 192 | ఆదివారం | 22 డిసెంబర్ , 2024

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681



## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు?

- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది
- వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్

03


## అరబిక్‌లో రామాయణం, మహాభారతం

- కువైట్‌లో బుక్ రిలీజ్

అరబిక్ భాషలోకి అనువదించిన రామాయణం, మహాభారత పుస్తకాలను కువైట్ లో విడుదల చేశారు. వాటిని అరబీలోకి అనువాదం చేసేందుకు రెండేళ్లు పట్టిందని పుస్తకాలను పబ్లిష్ చేసిన సంస్థ నిర్వాహకులు తెలిపారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి అనువదించిన ఈ పుస్తకాలను బహూకరించనున్నట్లు వెల్లడించారు.



02



## టవర్ ఎక్కిన హోంగార్డు

- ఎన్నికల హామీని నెరవేర్చాలంటూ డిమాండ్

04




కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

# కలిచివేసింది

- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

02

## రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది



- మీ హయాంలో రుణమాఫీ పెండింగ్‌లో ఎందుకు ఉంది?
- కేటీఆర్ వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్

03



## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- ఆరోపణలన్నీ సత్యదూరం : అల్లు అర్జున్

02

## సంక్రాంతి తరువాత రైతుభరోసా

- బిఆర్ఎస్ హయాంలో 22,600 కోట్లు అనర్హులకు చెల్లింపు : సీఎం

## ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

- పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన
- రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్
- ప్రజలను మోసం చేసిన కుటుంబం
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా

మిగతా 2 లో

## స్వీటు షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం

- అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం
- నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

02



# మళ్లీ జీఎస్టీ బాదుడు

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

మిగతా 4 లో



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

2
ఆదివారం
22 డిసెంబర్ 2024

# పుష్ప-2 ఘటన కలిచివేసింది

మొదటి పేజీ తరువాయి

ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖులు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఇలాంటి ఘటనలు ఎవరూ హర్షించరు : అక్బరుద్దీన్

సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ఎవరూ హర్షించరని, దానికి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు. మనకు పిల్లలు ఉన్నారని, ఇలాంటి ఘటనను తీవ్రంగా వ్యతిరేకించాల్సిందేనని అన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు. సినీ ప్రముఖులు కూడా ఆ బాలుడిని పరామర్శించకపోవడం



సరైన పద్ధతి కాదన్నారు. ఇంకా ఘటనకు బాధ్యులైన వారికే సానుభూతి పలకడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలు అవసరం లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# స్వీటు షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం



**ప్రజానావ, నల్లగొండ :** నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జిల్లాలోని దేవరకొండ నుంచి కొండమల్లెపల్లి వెళ్లే దారిలో పెద్ద దర్గా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దర్గా సమీపంలో ఉన్న వసతి గృహాన్ని డీసీఎం ఢీ కొట్టింది. అందులో నిద్రిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముఖ్యంగా ఉదయం వేళలో మంచుకు డ్రైవర్ కి సరిగ్గా కనిపించకపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దేవరకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన హాజీ కుటుంబ సభ్యులు ఖాదర్, హబీ, నబీగ గా గుర్తించారు. దర్గా వద్ద వసతి గృహాన్ని ఢీ కొట్టడంతో రాల్లు మీద పడి వారు చనిపోయారని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అరబిక్‌లో రామాయ, భారతాలు

**న్యూఢిల్లీ :** భారతీయ ఇతిహాస గ్రంథాలు రామాయణం, మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంథాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.

## రెండు రోజులపాటు ప్రధాని కువైట్ పర్యటన

ప్రధాని మోదీ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయిల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించారు. సుమారు 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్ పర్యటనకు వెళ్తున్నారు. రెండు దేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలను గౌరవిస్తున్నట్లు చెప్పారు. వాణిజ్యం అంశంలో రెండు దేశాల మధ్య బంధం బలంగా ఉందన్నారు.

# కువైట్ ఓ మినీ ఇండియా

## ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోదీ



**కువైట్:** పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

మొదటి పేజీ తరువాయి

విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చాం. రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం వల్ల రాష్ట్రానికి నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా మీరు సంపాదించుకున్నారు' అని సీఎం ఆరోపించారు. తొమ్మిదిన్నర ఏళ్ల భారాస పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారని.. పదేళ్లు కష్టపడి కేసీఆర్ 'కూలేశ్వరం' కట్టారని సీఎం ఎద్దేవా చేశారు.

# సంక్రాంతి తరువాత రైతుభరోసా

## అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్దాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు' అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చివరగా, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై కూడా మాట్లాడారు. రూ. 72 వేల కోట్లు అప్పులు చేసిన 16 మంది ముఖ్యమంత్రులు వాటి మీద పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

## మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ

**ప్రజానావ, ఖైరతాబాద్:** థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. 'దయచేసి అర్థం చేసుకోండి.



# పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం

## సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21 :** వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. 'వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది' అని పేర్కొంది.

# రైతుబంధుపై వాడీవేడీ చర్చ

- కెటిఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు
- పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు
- అభివృద్ధి నిరూపిస్తే రాజానామాకు సిద్దమని సవాల్



**ప్రజానావ, హైదరాబాద్:** పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అదికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు. సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. '201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు' అని కేటీఆర్ అన్నారు.

## రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

- మీ హయాంలో రుణమాఫీ పెండింగ్‌లో ఎందుకుంది?
- కేటీఆర్ వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్



**ప్రజానావ, హైదరాబాద్:** రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతుబంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అదదె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతుబంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. రుణమాఫీ పేరుతో ఆ రోజు పెట్టిన నిబంధనల వల్ల నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో కొందరికి అర్హత లేదన్న మాట వాస్తవమేనని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నీ చేశామని, ఇంకా రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎందుకు పెండింగ్‌లో ఉందో కేటీఆర్ చెప్పాలన్నారు. భూమి లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.కి గ్యాస్ ఇచ్చింది. 500, మరియు రూ. ఇవ్వబోతోంది. భరోసా కింద 12వేలు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో భూమిలేని పేదలకు ఏం ఇచ్చారో మంత్రి సీతక్క చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:** భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.

## మర్రి జనార్ధన్‌రెడ్డి ఇంట్లో విషాదం

**ప్రజానావ, నాగర్‌కర్నూల్ :** నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి (80) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారు జామున మృతిచెందారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి వారి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి తీసువెళ్లనున్నారు. తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు?



- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది
- వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్

**ప్రజానావ, సోమాజిగూడ:** రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారని, మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు..? రైతుబంధుకు కోతలు పెట్టం అనుకుంటే ఎందుకీ చర్చ. కంది, పత్తి 8 నెలల పంట. పామాయిల్ పంటను విపరీతంగా ప్రోత్సహించామన్నారు. పామాయిల్ పంటకు, మామిడి తోటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇవ్వరా..? రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మూడు పంటలు సాగు చేసే వారు ఉన్నారన్నారు. మరి మూడు పంటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇదే శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మా ప్రభుత్వాన్ని నిలదీశారు. కాబట్టి మూడో పంటకు రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? అనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా : కేటీఆర్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం

**ప్రజానావ, సోమాజిగూడ:** శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గత తప్పులు ఎత్తిచూపితే ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## రైతుబంధుపై అసత్య ప్రచారాలు

### రైతులు పచ్చబడుతుంటే.. కొందరి కళ్లు ఎర్రబారుతున్నయ్

**ప్రజానావ, సోమాజిగూడ:** రైతులు సంతోషంగా ఉండటం ప్రస్తుత ప్రభుత్వానికి ఇష్టం లేదని, రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.

## గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు



### శాసన సభ పదినిమిషాల ఆలస్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

**ప్రజానావ, హైదరాబాద్:** గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.




# మళ్లీ జీఎస్టీ బాదుడు

మొదటి పేజీ తరువాయి

ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్లు: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+టావీ% సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జీఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యంపై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55th GST Council Meeting Decesions: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. AAC బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యంపై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా జీఎస్టీ కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్, లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం జీఎస్టీ చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం %+టూ%ని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్టీ విధించాలని ప్రతిపాదనపై , గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న %+టూ% శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్టీ విధించాలని ప్రతిపాదన చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జీఎస్టీ మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జీవోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల కోసం మంత్రుల బృందం ను నియమించింది. కాగా సమావేశానికి ఏపీ ఆరి?క మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్ ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఏపీలో రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఏపీ సీయం చంద్రబాబు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఏపీలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఈఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90:10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి. గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్ టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులివ్వాలి" అని పయ్యావుల కేశవ్ ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

# టవర్ ఎక్కిన హోంగార్డు

## ఎన్నికల హామీని నెరవేర్చాలంటూ డిమాండ్



**ప్రజానావ, హైదరాబాద్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తమకు ఉద్యోగాలివ్వాలని ఓ మాజీ హోంగార్డు ఆందోళనకు దిగారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దిగేది లేదంటూ హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం వద్ద టవర్‌పైకి ఎక్కి భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుమీద పడ్డ తమ జీవితాలను ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డుగా విధులు నిర్వహించిన వీరాంజనేయులు.. టవరెక్కి ఆందోళనకు దిగారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించానని చెప్పారు. 250 మంది హోంగార్డులను సమైక్య పాలకులు అన్యాయంగా తొలగించారని తెలిపారు. పదేండ్లపాటు విధులు నిర్వహించామని వెల్లడించారు. అప్పట్లో అన్ని డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహించామని, తమకు గుర్తింపుగా సర్టిఫికెట్లు, బ్యాంక్ అకౌంట్లు, హెల్త్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని తమపై కక్షగట్టిన ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అధికారంలోకి రాగానే తమను విధుల్లోకి తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఏడాది గడుస్తున్నా తమను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తమ గురించి అసెంబ్లీలో చర్చించాలని, తొలగించిన 250మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకొని తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




# హత్య కేసును ఛేదించిన పోలీసులు

## డాక్యుమెంట్ రైటర్ మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజానావ, వేములవాడ :** వేములవాడ పట్టణంలో ఈనెల 18న జరిగిన డాక్యుమెంట్ రైటర్ రషీద్ హత్య కేసును వేములవాడ పోలీసులు ఛేదించారు. ఈ మేరకు శనివారం రాత్రి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సాయినగర్ కు చెందిన నూనె మనోహర్ అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లగా అదే ప్రాంతంలో నివాసం ఉండే మహమ్మద్ రషీద్ అనే డాక్యుమెంట్ రైటర్ తన భార్యతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని భావించి రషీద్ ను ఎలాగైనా చంపాలని భావించాడు. ఈ క్రమంలో 45 రోజుల క్రితం గల్ఫ్ నుంచి వచ్చిన మనోహర్ గత కొద్ది రోజులుగా రషీద్ కదలికలను గమనిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 18న ఉదయం రషీద్ ఉన్న ప్రాంతానికి వెళ్లి కొబ్బరికాయలు కొట్టే కత్తితో విచక్షణా రహితంగా పొడిచి చంపాడు. దీనిపై మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, సీఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్సైలు రమేశ్, మారుతీలు బృందాలుగా విడిపోయి నిందితుడి కోసం గాలించారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మల్లారం రోడ్డులో కనిపించగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి హత్యకు వినియోగించిన కత్తి, ఫోన్, పాస్‌పోర్ట్‌తో పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. ఇదిలా ఉండగా హత్య కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీఐలను, ఎస్ఐలను, సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

# కేజ్రీవాల్‌కు భారీ షాక్

## కేజ్రీని విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి



**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారిచేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన సెప్టెంబర్ 14న తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు.

# కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

- వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను




**ప్రజానావ, హైదరాబాద్ :** మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టార్గెట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15 కిలోల గంజాయి చాకెట్లు, 1600 గ్రాముల హాష్ ఆయిల్, 1383 గ్రాముల ఎండిఎంఏ, 1000 గ్రాముల ఓపీఎం చరాస్, 53 గ్రాముల పాపిష్ట్ర ను పట్టుకున్నామని తెలిపారు. 44 గ్రాముల హెరాయిన్‌తో పాటు 148 కేసులను రిజిస్టర్ చేసి 315 మంది నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. అలాగే ఈవెంట్ ఆర్గనైజర్లు డీజే ప్లేయర్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకోవాలన్నారు. ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య హెచ్చరించారు. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో భారీగా నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎన్ఏబీ, సంగారెడ్డి పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని.. సుమారు 70 లక్షల విలువచేసే నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు. మహమ్మద్ సలీం, ముఖేష్ దుబె అనే ఇద్దరు డ్రగ్ ఫెడ్లర్స్‌ను అరెస్ట్ చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేయడానికి నిందితులు వచ్చారని.. షేక్ అమీర్ అనే వ్యక్తికి 1000 గ్రాముల డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నం చేశారన్నారు. పక్కా సమాచారంతో ఇస్నాపూర్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్‌లు జెమ్మి జెన్నీ అనే వ్యక్తులు వద్ద నుంచి నిందుతులు డ్రగ్స్ కొనుగోలు చేశారన్నారు. ముంబైకి చెందిన మరో వ్యక్తి రైస్ కాన్ అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నాడని నేరస్తులు తెలిపారన్నారు. నిందితులు వద్ద నుంచి కిలో ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో డ్రగ్స్ కేసులు ఉన్నాయన్నారు. ప్రజారవాణా మార్గం ద్వారా నిందితులు డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఢిల్లీలో కిలో వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారన్నారు. వినియోగదారులను గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ స్పష్టంచేశారు.

# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

ఆదివారం
22 డిసెంబర్ 2024






## మానసా దేవి ఆలయానికి విరాళం అందజేత

**ప్రజానావ, గన్నేరువరం:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని ఖాసీం పేట గ్రామంలోని శ్రీ స్వయంభూ మానసా దేవి ఆలయానికి శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన చిట్టుమల్ల సంతోష్ - మాదవి దంపతులు రూ.25,516 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నానని, కోరిక తీరడంతో విరాళం అందజేస్తున్నట్లు భక్తుడు తెలిపారు. దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదించారు.

## భగవతి, ఆర్విన్ ట్రీలో ముందస్తు గణిత దినోత్సవం



**ప్రజానావ, కరీంనగర్:** స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బీ.రమణ రావు, కరెస్పాండంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి, దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. విద్యార్థులు గణిత విద్వాంసుడు రామానుజన్ ఘనతను చాటుతూ గీతాలాపనతో ఆకట్టుకున్నారు. గణితంలోని సమస్యలను ఎంతో సులువుగా పరిష్కరించే విధానాలను పలువురు విద్యార్థులు చక్కగా వివరించారు. గణితం అంటే భయం లేదని తమ నృత్య గీతాలతో చిన్నారులు చాలా చక్కగా అభినయించారు. గణిత ప్రాజెక్టులతో వేదికను చక్కగా అలంకరించారు. పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ గణితం అంటే నిత్య జీవితంలో అడుగడుగునా మనకు ఎదురయ్యే ప్రతీ అనుభవంలో ఉంటుందని, గణితం లేకుండా ఏదీ ఉండదని, దానిని అనుసరించే విధానంలో గణితం యొక్క విజయం దాగి ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.




## గణిత దినోత్సవం



**ప్రజానావ, కరీంనగర్:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీతా మనోహర్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా రకరకాల గణితశాస్త్ర నమూనాలను తయారు చేశారు. దాదాపు 300 కు పైగా నమూనాలు విద్యార్థులు ప్రదర్శించి, వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన రజక సంఘం



**ప్రజానావ, కరీంనగర్:** ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రజక సంఘాల ప్రతినిధులు దుబ్బాక రమేశ్, కొన్నె సంపత్, మర్యాదపూర్వకంగా కలిసి రజక ఆత్మగౌరవ భవన్‌ని ఉప్పల్ భాగాయత్‌లో మూడెకరాల్లో నిర్మించాలని వినతి పత్రం అందించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ త్వరలోనే రజక భవన్ శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణానికి కావాల్సిన ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని రజక సంఘం ప్రతినిధులు తెలిపారు.

## ఎక్సైజ్ మంత్రి పదవి గౌడ కులస్తులకే ఇవ్వాలి

### బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బండిపెల్లి సతీష్ గౌడ్

**ప్రజానావ, బెజ్జంకి:** ప్రభుత్వం ఏర్పాటు జరిగిన ఏడాది కాలంలో ఉత్సవాల పేరిట రూ.500 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రేస్ అంశం మీద రూ.55 కోట్ల ఖర్చుతో ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగర ఖ్యాతి వ్యాప్తి చెందిందని, దిగ్గజ కంపనీలు పెట్టుబడికి మార్గదర్శకాలు అయ్యాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బండిపెల్లి సతీష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకుండా 55 మంది గురుకుల పాఠశాల విద్యార్థలు కలుషిత ఆహారం వలన మృతి చెందారని, అది ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ఆరు గ్యారెంటీ అమలు మీద ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదనీ.. మాది ఉద్యమ పార్టీ అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ మంత్రిత్వ శాఖను రెండుసార్లు బీసీ గౌడ కులస్థులకు కేటాయించిందని, ఈ ప్రభుత్వం కుడా బీసీ గౌడ కులస్థులకే ఎక్సైజ్ శాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు.



## యోగాతోనే వ్యక్తి పరిపూర్ణత


### తెలంగాణ యోగ సంఘం చైర్మన్ రవీందర్ సింగ్

**ప్రజానావ, కరీంనగర్:** వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహదపడుతుందని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం సీఎం కప్ జిల్లాస్థాయి యోగ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి రవీందర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చిన్నారుల మొదలు పెద్దల వరకు ప్రతి ఒక్కరు యోగాలో నిష్ణాతులైతే సంపూర్ణ ఆరోగ్యానికి తోడు నిత్యజీవితంలో అన్ని రంగాల్లో విజేతలుగా నిలిచే అవకాశం ఉందన్నారు. నిశ్చలమైన మనస్సుతో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు యోగ ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ యోగా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాల సాధనతో తిరుగులేని విజయాలు సాధిస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. ఇది ఒరవడిని రాష్టస్థాయి సీఎం కప్ లో కొనసాగించి కరీంనగర్ ను నెంబర్ వన్ గా నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర పోటీలో మన జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఎక్కువ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఉదయం యోగా మరియు వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ పోటీలను జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అధికారి వీ. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాబు శ్రీనివాస్ గౌడ్, పేట అధ్యక్షుడు సొల్లు సారయ్య, అంతడుపుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు అంతటి శంకరయ్య. పోతన శ్రీనివాస్, చంద్రశేఖర్, వీరన్న, సౌజన్య, వెంకటలక్ష్మి, కోచ్‌లు రామకృష్ణ, మల్లేశ్వరి, ఆనంద్, కిషోర్, రాజశేఖర్, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ అరెస్ట్ తప్పదు

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి



**ప్రజానావ, బెజ్జంకి:** ఈ-కారు రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్టు తప్పదని, చట్టం తన పని తాను చేస్తుందని, దానిని నిరూపించుకునే బాధ్యత కేటీఆర్‌దేనని కాంగ్రెస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం అసెంబ్లీలో చేర్చించడం అవసరం లేదని, బీఆర్ఎస్ పార్టీకి అపార అనుభవం వుందని, తొమ్మిదేళ్లు సీఎంగా పనిచేసి, 80వేల పుస్తకాలు చదివిన అనుభవం ఉండి కూడా, అధికారం పోయిన తరువాత ఏం మాట్లాడుతున్నారో మీకే అర్థం కావట్లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిసారి ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు అని దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలకు చేసిన అప్పులకు ప్రజా ప్రభుత్వం ప్రతి నెలకు రూ.6500 కోట్ల వడ్డీ కడుతూనే.. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. మూసీ మురుగు నుంచి నల్లగొండ జిల్లాకు విముక్తి కల్పిద్దామంటే బీఆర్ఎస్ కాళ్లలో కట్టెలు పెడుతుందని మండిపడ్డారు. ఇకనైనా విమర్శలు మాని, ప్రభుత్వానికి సూచనలు చేసి, ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి క్రాసింగ్ లో ఎన్ఎంఆర్ఈజీఎస్ రూ.5 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి తో కలసి శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు కంగండ్ల చంద్రయ్య, గాజ శ్రీనివాస్, మాచం శంకర్, కల్లెం పోచయ్య, ఎరువ సుధాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రమేశ్, శ్రీహరి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి మండలం దేవక్కపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వేముల ప్రసాద్ రావు కుమారుని వివాహ వేడుకకు శనివారం మానకొండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, రావుల రామకృష్ణారెడ్డి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, బోయినపల్లి శ్రీనివాసరావు, ముక్కిస తిరుపతి రెడ్డి, జంగిడి దేవారెడ్డి, వెంకటరెడ్డి, హన్మండ్ల రాజిరెడ్డి, నేరెళ్ల రాజయ్య, ఎల శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజానావ, కరీంనగర్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నామని, అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుడా కార్యాలయంలో ఆయన శనివారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా వంతు కర్తవ్యంగా అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తున్నామని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న వారిలో ఎం.మల్లమ్మ, కోయెడ దేవయ్య, కె.పోచయ్య, జాగిరి తిరుపతి, బక్క శాంతమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, అస్తపురం తిరుమల, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

## పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచండి
## కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజానావ, కరీంనగర్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు. నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు.

### ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి

తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చన్నారు. శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు. ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతటఅదే వస్తుందని పేర్కొన్నారు.

### మాతా శిశు మరణాలు నివారించాలి

ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్‌వో వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




**ప్రజానావ, బెజ్జంకి:** శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా శనివారం బెజ్జంకి మండలంలోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రపంచ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శపాఠశాలలో విద్యారిని, విద్యార్థులు రూపొందించిన పలురకాల ప్రాజెక్టులు, నమూనాలు, వార్కింగ్ మోడల్ లను ప్రదర్శించారు. అందులో భాగంగా వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం వంటి తదితర అంశాలలో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, గణిత శాస్త్ర అధ్యాపకులు గజ్జెల రమేష్, చంటిబాబు, నగరం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బిగుల్ల బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 11 కేవీ విద్యుత్ తీగలు తొలగించాలి



**ప్రజానావ, బెజ్జంకి:** ప్రమాదభరితంగా ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలను తొలగించాలని స్థానికులు పలు సంఘాల నాయకులు విద్యుత్ శాఖ ఏడీఈ కి శనివారం వినతి పత్రం అందజేశారు. గతంలో రిలయన్స్ సెల్ టవర్ నిమిత్తం 11 కేవీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసారని, సెల్ టవర్ ని గత మూడేళ్ల క్రితమే వినియోగంలో లేకుండా సిగ్నల్స్ ని నిలిపివేశారు. గత 3 రోజుల నుండి టవర్ ని కూడా తొలగించారు. ప్రస్తుతం టవర్ నిమిత్తం ఏర్పాటు చేసిన 11 కేవీ నిరుపయోగంగా ఉండి, నివాసాల మీదుగా సాగుతున్న విద్యుత్ తీగల కారణంగా పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాటిని వెంటనే తొలగించాలని కోరారు. దీనిపై ఏడీఈ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారిస్తానని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు కొత్త రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు దీటి బాలనర్సు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, సామాజికవేత్త ఉప్లేటి బాబు, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్, ఆటో యూనియన్ అధ్యక్షులు రామంచ మల్లేశం, పుట్ట సంపత్, బోనగిరి సతీష్, మహంకాళి అశోక్, కల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్ కార్మికుడి ఆత్మహత్య



**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లా కేంద్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఈ మధ్యకాలంలో నిత్యం ఏదో ఒక రోజు జరుగుతూ ఉండటంతో చేనేత కార్మిక కుటుంబాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒక్కరోజు క్రితమే గాంధీనగర్ కు చెందిన దూస గణేశ్ అనే నేత కార్మికుడు ఉరివేసుకొని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటన మరువక ముందే మరో నేత కార్మికుడు సిరిసిల్లలోని బి.వై. నగర్ కు చెందిన నక్క శ్రీనివాస్(42) అనే పవర్‌లూమ్ కార్మికుడు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డీఎంహెచ్‌ఓగా రజిత బాధ్యతల స్వీకరణ



**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ఏసీగా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలోహెడాక్టర్ రజిత ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## వాగేశ్వరిలో కళాశాలలో విద్యార్థుల ధ్యానం



**ప్రజానావ, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కళాశాల ఫార్మసీలో ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులచే ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి గౌరిశెట్టి అరుణ్ కుమార్ మరియు రాజు పాల్గొని ధ్యానం చేయడం వలన విద్యార్థిని విద్యార్థులలో ఏకాగ్రత, మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. అలాగే అనేక ఆరోగ్య రుగ్మతలు కూడా రోజు ధ్యానం చేయడం వలన నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సీహెచ్ ప్రకాశ్ రెడ్డి, వీ. వినోద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేఖా బై ఠాకూర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సినీ డైరెక్టర్ వంశీ పైడిపల్లి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేశ్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

- ప్రజానావ, వేములవాడ

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**ప్రజానావ, ముస్తాబాద్:** ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లో అధికారులు సర్వే చేస్తుండగా, శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

# ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజానావ, సిరిసిల్ల:** నేరాల నియంత్రణకు గ్రామాలు, పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని,దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటివాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని అందినందించి ప్రశంస ప్రోత్సాహకాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.





# రాజన్న ఆలయ ఉద్యోగికి ఘన సన్మానం

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే. శ్రీనివాస్ రెడ్డి శనివారం ఉద్యోగ పదవి విరమణ చేయడంతో ఆలయ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే. శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఆలయ ఈఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 23న దాయాదుల సమరం

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్ విడుదల

**దుబాయ్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఐసీసీ కంటే ముందు ఈ టోర్నీ పూర్తి షెడ్యూల్‌ను ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఈ షెడ్యూల్ ప్రకారం భారత్ వర్సెస్ పాకిస్థాన్ దాయాదుల సమరం ఫిబ్రవరి 23న జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై నెలకొన్న అనిశ్చితికి ఐసీసీ తెరదించిన విషయం తెలిసిందే. హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీ జరుగుతుందని ఐసీసీ గురువారం ప్రకటించింది. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని వెల్లడించింది. అదే విధంగా 2027 వరకు భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ కూడా తటస్థ వేదికగా మ్యాచ్‌లు ఆడుతుందని పేర్కొంది. అతి త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపింది. అయితే ఐసీసీ కంటే ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్ 15 మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను వెల్లడించింది. భారత మ్యాచ్‌లకు సంబంధించిన తటస్థ వేదిక ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఈ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19న పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. భారత తమ క్యాంపైన్‌ను బంగ్లాదేశ్‌తో ఫిబ్రవరి 20న ప్రారంభించనుంది. లీగ్ దశలో భారత్ మొత్తం మూడు మ్యాచ్‌లను ఆడనుంది. న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్‌ను మార్చి 2న ఆడనుంది. మార్చి 4న సెమీఫైనల్-1, మార్చి 5న సెమీఫైనల్-2 జరగనుండగా.. మార్చి 9న ఫైనల్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్నాయి.








## టీమిండియా కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్

**మెల్‌బోర్న్:** టీమిండియా కెప్టెన్‌గా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్ అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్ అన్నాడు. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా సారథ్య బాధ్యతలు అతనికే ఇవ్వాలని సూచించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాను నడిపించిన విషయం తెలిసిందే.వ్యక్తిగత కారణాలతో ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరం కాగా.. బుమ్రా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అసాధారణ కెప్టెన్సీతో పాటు అద్భుత బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో భారత్‌కు చారిత్రాత్మక విజయాన్నందించాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులో రావడంతో అతనే జట్టును నడిపించగా.. టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డ్రాతో గట్టెక్కింది. రోహిత్ శర్మ అటు బ్యాటర్‌గానూ.. ఇటు కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. చివరి రెండు టెస్ట్‌ల్లోనూ రోహిత్ విఫలమైతే.. కెప్టెన్సీకి గుడ్ బై చెబుతాడని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా అద్భుతమైన కెప్టెన్సీ ఆప్షన్ అవుతాడని అలెన్ బోర్డర్ అభిప్రాయపడ్డాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా అసాధారణ బౌలింగ్‌తో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా తనను తాను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. ఫీల్డ్ సెటప్ కూడా అద్భుంగా సెట్ చేశాడు. అతని బౌలింగ్ శైలి ఇతర బౌలర్ల కంటే భిన్నంగా ఉంటుంది.ముఖ్యంగా మణికట్టు, బంతిని వదిలే స్థానం కాస్త ఆలస్యంగా ఉంటుంది. అతని రన్నప్ కూడా భిన్నంగా ఉంటుంది. దాంతో బుమ్రా బౌలింగ్‌లో బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు.'అని అలెన్ బోర్డర్ వివరించాడు. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది.



## గత రెండు రోజులుగా తనకేం తోచడం లేదు

### అశ్విన్ భార్య ఎమోషనల్ పోస్ట్

**చెన్నై:** టీమిండియా ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ బ్రిస్బేన్ టెస్ట్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా, టెస్టుల్లో అశ్విన్ కీలక బౌలర్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత అంతా షాక్ అయ్యారు. గబ్బా టెస్టు తర్వాత రోహిత్‌శర్మతో కలిసి అశ్విన్ మీడియాతో మాట్లాడాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నట్లు షాకిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, అశ్విన్ ఇలాంటి షాకింగ్ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడు? అంటూ చాలామంది సోషల్ మీడియాలో ప్రశ్నలు గుప్పిస్తున్నారు. ఇదే క్రమంలో రవిచంద్రన్ అశ్విన్ భార్య ప్రీతి నారాయణన్ సోషల్ మీడియా వేదికగా ఓ కీలక స్టేట్‌మెంట్‌తో షాక్ ఇచ్చారు. ఇన్ స్టా వేదికగా పోస్ట్ చేసిన ఆమె, 'గత రెండు రోజులుగా నాకేం తోచడం లేదు. ఏం చెప్పాలో అర్థకావడం లేదు. నా లైఫ్ పార్ట్‌నర్ గురించి చెప్పాలా, నాకు ఇష్టమైన క్రికెటర్ గురించి మాట్లాడాలా? అసలు ఏం అర్థం కావడం లేదు" అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిటైర్మెంట్ చేసిన తర్వాత భారత్‌కు తిరిగొచ్చిన అశ్విన్‌కు ఘనంగా స్వాగతం తెలిపింది. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా జట్లు సమంగా నిలిచాయి. తొలి టెస్ట్‌లో భారత్ గెలిస్తే, రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్ట్ జరగనుంది.

## టీమిండియా మాజీ ఆటగాడిపై అరెస్ట్ వారెంట్..

**ముంబై:** టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఉద్యోగులను, ప్రభుత్వాన్ని మోసం చేసిన కేసులో అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. రాబిన్ ఉతప్ప సెంచరీస్ లైఫ్ స్టైల్ బ్రాండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీని నడుపుతున్నాడు. ఈ కంపెనీలో పనిచేస్తున్న చాలా మందికి ఎఫ్ఐఎఫ్ చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. రాబిన్ ఉతప్పకు చెందిన కంపెనీ జీతంలో పీఎఫ్ సొమ్మును కట్ చేసినా.. ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాల్సిన రూ. 23 లక్షలు జమ చేయలేదంట. దీంతో రాబిన్ ఉతప్ప కంపెనీ మోసం చేసిందంటూ ఆరోపించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పీఎఫ్‌వో ప్రాంతీయ కమిషనర్ షడక్షిరి గోపాల రెడ్డి రాబిన్ ఉతప్పను అరెస్ట్ చేయాలం టూ పులకేశి నగర్ పోలీసులకు ఈ నెల 4న లేఖ రాశారు. ఈ నేపథ్యంలో నోటీసు జారీ చేసేందుకు పోలీసులు రాబిన్ ఉతప్ప ఇంటికి వెళ్లారు. కానీ, ప్రస్తుతం అతను ఆ చిరునామాలో నివాసం ఉండడంలేదు. దీంతో ఇప్పుడు రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్ అమలులోకి వచ్చింది. ప్రస్తుతం రాబిన్ ఉతప్ప ఇండియాను వదిలి దుబాయ్‌లో స్థిరపడ్డాడు. టీమిండియా తరపున 46 వన్డేల్లో 42 ఇన్నింగ్స్‌లు ఆడిన రాబిన్ ఉతప్ప 6 అర్ధసెంచరీలతో మొత్తం 934 పరుగులు చేశాడు.

## ఇద్దరు వైస్ కెప్టెన్లను నియమించిన ఆస్ట్రేలియా

**మెల్‌బోర్న్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడు మ్యాచ్‌లు ముగిసినా ఇంకా టైగానే ఉంది. తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించింది. కాగా, బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో జరగనున్న నాలుగో టెస్టుకు ఇరు జట్లు సన్నాహాలు ప్రారంభించాయి. ఇంతకు ముందు ఆస్ట్రేలియా జట్టులో ఇద్దరు ఆటగాళ్లకు చోటు కల్పించింది. ట్రావిస్ హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్ కూడా వైస్ కెప్టెన్‌గా నియమితులయ్యారు. అయితే, ఆస్ట్రేలియా చేసిన ఈ చర్య తర్వాత, నాల్గవ టెస్టులో హెడ్ ఆడటంపై మరోసారి ఉత్కంఠ నెలకొంది. గబ్బాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ట్రావిస్ హెడ్ గాయపడిన సంగతి తెలిసిందే. ట్రావిస్ హెడ్‌కు గజ్జల్లో గాయమైంది. అయితే, హెడ్ తర్వాత అతని గాయం గురించి చెప్పిన విషయం తెలిసిందే. అతనికి కొంచెం వాపు కలిగి ఉంది. అయితే, అతను మెల్‌బోర్న్ టెస్టు ఆడటంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే, గత రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టులో మార్పులు చేసి, హెడ్‌తో పాటు స్టీవ్ స్మిత్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడంతో, ఈ విషయంపై ఉత్కంఠ మరింత పెరిగింది. ఒకవేళ హెడ్ ఫిట్‌గా ఉండి తదుపరి టెస్టు ఆడితే స్మిత్‌తో పాటు వైస్ కెప్టెన్‌గా ఉండరాదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, స్మిత్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. కాబట్టి, హెడ్ తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉండడు. అయితే, దీనికి సంబంధించి ఆస్ట్రేలియా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే, ఇదే జరిగితే టీమిండియా ఊపిరి పీల్చుకోవడం ఖాయం. ఈ సిరీస్‌లో టీమిండియాకు హెడ్ పెను ప్రమాదంగా మారింది. అతని వికెట్ తీయడం భారత బౌలర్లకు కష్టంగా మారిం ది. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ట్రావిస్ హెడ్. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో అతని బ్యాట్ నుంచి పరుగులు వర్షం కురుస్తోంది. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఫ్లాప్ అయిన అతను రెండో ఇన్నింగ్స్‌లో 89 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు చేశాడు. గబ్బా టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో అతని బ్యాటింగ్‌లో 152 పరుగులు వచ్చాయి.



## మెల్‌బోర్న్ మైదానంలో బలంగా విరాట్ కోహ్లి రికార్డు

**మెల్‌బోర్న్:** మెల్‌బోర్న్ మైదానంలో విరాట్ కోహ్లి రికార్డు బలంగా ఉంది. విరాట్‌కు సెంచరీ చేసిన హిస్టరీ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్ కోహ్లి మరో సెంచరీ సాధించగలడనే మాట వినిపిస్తోంది. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి మూడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. మూడింటిలో కోహ్లి గణాంకాలు అద్భుతమైనవి. విరాట్ ప్రస్తుతం బ్యాడ్ ఫామ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఎంసీజీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లి 316 పరుగులు చేశాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లి ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. ఇక నాలుగో టెస్టులో ఎలా ఆడతాడో చూడాలి. ఎంసీజీలో విరాట్ కోహ్లి అత్యధిక స్కోరు 169లుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పెర్త్ టెస్టులో సెంచరీ చేసి మెల్‌బోర్న్ లేదా సిడ్నీలో విరాట్ పరుగులు చేయగలడని అంటున్నారు. ఎంసీజీలో విరాట్ కోహ్లి స్ట్రైక్ రేట్ 52.57గా ఉంది. అయితే ప్రస్తుతం అతను ఆస్ట్రేలియా బౌలర్లతో పోరాడుతున్నాడు. విరాట్ కోహ్లి %వీజ+%లో తన టెస్ట్ మ్యాచ్‌లలో రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. ప్రస్తుత సిరీస్‌లో విరాట్‌కు ఒకే ఒక్క సెంచరీ ఉంది. ఎంసీజీ టెస్టులో విరాట్ కోహ్లి సెంచరీ చేశాడు. ఈ సిరీస్‌లో విరాట్ సెంచరీ చేశాడు. మెల్‌బోర్న్‌లో మరో సెంచరీ సాధిస్తే భారీ రికార్డులు సృష్టించనున్నాడు. బోర్డర్-గవాస్కర్ సిరీస్ విరాట్ కోహ్లికి చివరిది కావొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లి ప్రతి సందర్భంలోనూ అద్భుతాలు చేసి నిరూపించుకోవాల్సి ఉంటుంది.

**భారత జట్టు:** యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్(కీపర్), రోహిత్ శర్మ(కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్.

**ఆస్ట్రేలియా జట్టు:** ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(కీపర్), పాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, జోష్ హాజిల్‌వుడ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, బ్రెండన్ డాగ్ట్ , సీన్ అబాట్.







## హెన్రిచ్ క్లాసెన్ ఐసీసీ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన

### మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా

**జోహన్నెస్‌బర్గ్:** పాకిస్థాన్ జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. రెండో వన్డేలో పాకిస్థాన్ దక్షిణాఫ్రికాను ఓడించి 2-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత, దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్‌కు ఐసిసి కఠినమైన శిక్ష విధించింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హెన్రిచ్ క్లాసెన్ హరీస్ రవూఫ్, రిజ్వాన్, బాబర్ ఆజంలతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ఆ తర్వాత అతను ఔట్ అయిన తర్వాత స్టంప్‌లను తన్నాడు. అయితే, ఈ చర్యకు ఐసీసీ ఇప్పుడు క్లాసెన్‌కు కఠినమైన శిక్ష విధించింది. వాస్తవానికి తొలుత ఆడుతున్న పాకిస్థాన్‌కు 329 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనిపై స్పందించిన దక్షిణాఫ్రికా జట్టు ఛేజింగ్‌లో ఉంది. ఆ తర్వాత ఇన్నింగ్స్ 44వ ఓవర్లో సెంచరీకి కేవలం మూడు పరుగుల దూరంలో ఉన్న హెన్రిచ్ క్లాసెన్ (97 పరుగులు) అవుటయ్యాడు. దీంతో అతనికి కోపం వచ్చి స్టంప్‌లను తన్నుతూ నడవడం ప్రారంభించాడు. దీంతో ఐసీసీ అతనికి మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా ఇచ్చింది. అతను ఐసీసీ ప్రవర్తనా నియమావళి 2.2ను ఉల్లంఘించినందుకు దోషిగా తేల్చింది. ఈ మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లతో క్లాసెన్ కూడా గొడవపడ్డాడు. ఇన్నింగ్స్ 26వ ఓవర్ చివరి బంతికి హారిస్ రవూఫ్‌తో క్లాసెన్ వాగ్వాదానికి దిగగా, మధ్యలో రిజ్వాన్ కూడా వచ్చాడు. ఆ తర్వాత, బాబర్ ఆజం రక్షించడానికి వచ్చాడు. అంపైర్ల జోక్యంతో విషయం సర్దుమణిగింది. మ్యాచ్ గురించి మాట్లాడితే, కెప్టెన్ రిజ్వాన్ 80 పరుగులు, బాబర్ అజామ్ 73 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ముందు పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 329 పరుగులు చేసింది. ప్రతిస్పందనగా, హెన్రిచ్ క్లాసెన్ తప్ప, దక్షిణాఫ్రికా తరపున ఎవరూ పాక్ బౌలర్లను ఎదుర్కోలేకపోయారు. క్లాసెన్ 74 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 97 పరుగులు చేశాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. 81 పరుగుల తేడాతో ఓడిపోయింది. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది నాలుగు వికెట్లు, నసీమ్ షా మూడు వికెట్లు తీశారు.

# నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది : రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. ”నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ” రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు.




# నేను చాలా రఫ్ : ఐశ్వర్యశర్మ



‘మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా ‘డ్రింకర్ సాయి’ నా తొలి సినిమా’ అని తెలిపింది ఐశ్వర్యశర్మ. ‘డ్రింకర్ సాయి’ సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ. ‘ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.’ అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.


## పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది. మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.



# పుష్ప 2 సినిమాకు వద్దనడంతో యువతి ఆత్మహత్యాయత్నం

పుష్ప 2 సినిమాకి వెళదాం అంటే బాయ్ ఫ్రెండ్ వద్దనడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ ఘటన జరుగగా.. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో కంటే నార్త్‌లోనే ఈ సినిమాని చూడటానికి జనాలు ఎక్కువగా క్యూ కడుతున్నారు. అయితే ఈ సినిమా చూడటానికి తన ప్రియుడు నిరాకరించాడన్న కారణంతో ఒక యువతి సుసైడ్ చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బనారస్ హిందూ యూనివర్శిటీ అనుబంధ కళాశాలలో చదువుతున్న 22 ఏండ్ల యువతి తన ప్రియుడితో కలిసి ట్రిప్? కోసం వారణాసి వెళ్లింది. ఇద్దరు కలిసి ఒక హెూటల్‌లో దిగిన అనంతరం.. తనను పుష్ప 2 సినిమాకి తీసుకువెళ్లమని బాయ్ ఫ్రెండ్ కోరింది. అయితే ప్రియురాలి కోరికను అతడు నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువతి.. హెూటల్ మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు ప్రియుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.



‘లైగర్’తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ‘ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..’ అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే.

## చివరకు మిగిలేది అదే : అనన్యపాండే

ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన ‘వంతారా’లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్



మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం ‘జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ’(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టెన్మెంట్స్.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**